## క్లుప్తంగా

### సీతాకుమారికి సన్మానం



సన్మానిస్తున్న సీఐ వసంతకుమార్

**జూలూరుపాడు:** దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా కొడెం సీతాకుమారి ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా గురువారం జూలూరుపాడు సీఐ జె.వసంతకుమార్ ఘనం గా సన్మానించారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీతాకుమారికి సీఐ శాలువా కప్పి సన్మానించి, అభినందించారు. కార్యక్ర మంలో దిశ కమిటీ జిల్లా కోఆప్షన్ సభ్యురాలు కుదురుపాక నిర్మల, లక్ష్మి, ధనమ్మ, తదితరు లు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి



నినాదాలు చేస్తున్న నాయకులు

**ఇల్లెందురూరల్:** ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా పీవోడబ్ల్యూ ఆధ్వ ర్యంలో కొత్తగూడెంలో నిర్వహిస్తున్న సద స్సును జయప్రదం చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, మర్రిగూడెం సర్పంచ్ చిం త రజిత పిలుపునిచ్చారు. మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ రామకృష్ణా పురం గ్రామంలో గురువారం నిర్వహించిన మహిళా సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస, అత్యాచారాలకు నిరసనగా మహిళలం దరూ సంఘటితంగా పోరాడాలని కోరారు. సమావేశంలో నాయకులు రాములమ్మ, శాం త, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### తప్పిన ప్రమాదం

**ఇల్లెందురూరల్:** స్థానిక 24 ఏరియా హను మాన్ ఆలయం నుంచి 21పిట్ ఏరియాకు వెళ్లే మార్గంలోని అడవిలో గురువారం ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకుని మంటలు వ్యాపించ కుండా చర్యలు తీసుకున్నారు. తద్వారా సమీపంలోని అటవీ శాఖ కలప డిపో, అటవీ ప్రాంతానికి మంటలు విస్తరించకుండా అడ్డుకు న్నట్లయింది.

### సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు



సీమంతంలో పాల్గొన్న స్వర్ణలత లెనీనా

**చుంచుపల్లి:** మండలంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా హాజరయ్యారు. మాట్లాడుతూ.. గర్భిణులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థు లకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ శాం తి, తహసీల్దార్ వనం కృష్ణప్రసాద్, ఎంపీడీఓ సకినాల రమేష్, చుంచుపల్లి పెనగడప సూపర్ వైజర్లు భవానీ, చంద్రకళ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# సమయం లేదు సారూ..!

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద మండలానికి మంజూరైన సీసీ రోడ్ల పనులు ముందుకు సాగడం లేదు. గత అనుభవాల నేపథ్యంలో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. కాస్తో కూస్తో ఆర్థికంగా ప్రజాప్రతినిధులు, స్వపక్ష నాయకు లు ఉన్న గ్రామపంచాయతీలలో మాత్రమే పనులు ముందుకు సాగుతున్నాయి. మిగతా చోట్ల పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం, పనులు చేసేంత ఆర్థిక స్థోమత లేకపోవడంతో సర్పంచ్‌లు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. దీంతో ఆయా గ్రామపం చాయతీల్లో అభివృద్ధి పనుల తీరు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉండి పోయాయి.

- ఉపాధి హామీ రోడ్లు పూర్తి చేసేందుకు మిగిలింది 28 రోజులే
- మండలంలో రూ.2 కోట్ల వ్యయంతో 43 పనులు మంజూరు
- ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు
- దిక్కుతోచని స్థితిలో సర్పంచ్‌లు



సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ మంగమ్మ

**ఇల్లెందురూరల్:** కూలీలలతో చేపట్టిన ఉపాధి హామీపనుల ఆధారంగా సీసీ రోడ్ల నిర్మాణానికి ఏటా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుం ది. ఈ దఫా స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చొరవతో మండలానికి రూ.2 కోట్లు మంజూర య్యాయి. ఆయా నిధులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆకాంక్ష మేరకు వారు సూచించిన పనులకు నిధులు కేటాయించారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామపంచాయతీకి నాలుగు సీసీ రోడ్లు, మస్సివాగు గ్రామపంచాయతీకి నాలుగు సీసీ రోడ్లు, మామిడిగుండాలకు ఏడు సీసీ రోడ్లు, ధనియాలపాడు గ్రామపంచాయతీకి నాలుగు సీసీ రోడ్లు, ఒడ్డుగూడెం గ్రామపంచాయతీకి నాలుగు సీసీ రోడ్లు, బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీకి ఎనిమిది సీసీ రోడ్లు, సీఎస్పీ బస్తీ గ్రామపంచాయ తీకి నాలుగు సీసీ రోడ్లు, సుభాష్‌నగర్ గ్రామపం చాయతీకి ఎనిమిది సీసీ రోడ్లు మంజూరయ్యాయి. ఒక్కో సీసీ రోడ్డుకు కొన్నింటికి రూ.2.5 లక్షలు, మరికొన్నింటికి రూ.5 లక్షలు చొప్పున నిధులు కేటాయించారు. వాస్తవంగా ఫిబ్రవరిలోనే ఆయా పనులు మంజూరయ్యాయి.

**ఈనెల 31 వరకు గడువు..**

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరైన పనులు మార్చి 31లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. కాకపోతే అధికారులు మాత్రం మార్చి 25వ తేదీ వరకే పనులు పూర్తి చేయాలని కిందిస్థాయి అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. చేసిన పనులకు ఎంబీ రికార్డు చేసి ఆన్‌లైన్‌లో క్రోడీ కరిస్తేనే సకాలంలో బిల్లులు విడుదలవుతాయి. అం దుకే 25వ తేదీ తరువాత బిల్లులు చేయాల్సి ఉం టుందని ముందుగానే పనులు పూర్తి చేస్తేనే బిల్లు లు వాస్తయని అధికారులు సర్పంచ్‌లకు సూచిస్తు న్నారు. ఈ లెక్కన ఇంకా 20 రోజులే మిగిలి ఉండ టంతో ఇటు పనులు మంజూరైన పంచాయతీల్లో హడావుడి నెలకొంది.

**ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు..**

వాస్తవంగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా మంజూరైన సీసీ రోడ్లను స్థానిక సర్పంచ్‌లే చేయిం చాల్సి ఉంటుంది. కానీ కాంక్రీట్ పనులలో అను భవం లేకపోవడంతో కాంట్రాక్టర్లకు అప్పగిస్తుం టారు. పథకం ఏదైనా గతేడాది వరకు పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు పోటీ పడేవారు. కానీ గతే డాది ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల బిల్లులు చాలా జాప్యం జరగడంతో ఈసారి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రజాప్రతినిధులు, స్వపక్ష నేతలు ఆర్థికంగా బలం గా ఉన్న గ్రామపంచాయతీలలో మంజూరైన నిధు లను సద్వినియోగం చేసుకోవాలనే ఆకాంక్షతో వారే పనులు చేస్తున్నారు. మిగతా చోట్ల కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ప్రధానంగా బొజ్జాయిగూడెం, సుభాష్‌నగ ర్, ధనియాలపాడు గ్రామపంచాయతీలలో పనులు కొనసాగుతుండగా రేపల్లెవాడ, మస్సివాగు గ్రామ పంచాయతీలలో మెటీరియల్ సేకరించారు. సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీలో సామగ్రి సేకరించే ప్రయ త్నంలో ఉన్నారు. ఇక ఒడ్డుగూడెం, మామిడిగుం డాల గ్రామపంచాయతీలలో అటు కాంట్రాక్టర్లు ముందుకు రాక, ఇటు సర్పంచ్‌ల ఆర్థిక స్థోమత సహకరించక పనులు సాగడం లేదు.

**ఇబ్బంది పడుతున్న సర్పంచ్‌లు..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా నిధులు మం జూరు చేశాయి. సుమారుగా ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం, ట్రెజరీలో ఉన్న నిధులకు కూడా ఫ్రీజింగ్ విధిం చడం సర్పంచ్‌లకు ఇబ్బందికరంగా మారింది. కేం ద్ర ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూరు చేస్తున్నా అవి మల్టీపర్పస్ వర్కర్లు, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు, కరెంటు బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐలు చెల్లించేందుకే సరిపోతున్నాయి. దీంతో ఏడా దికాలంగా సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు మంజూరు కాక, ప్రతిరోజూ ట్రాక్టర్లకు డీజిల్ పోయి స్తూ అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ప్రతి సర్పంచ్ సుమారు రూ.3లక్షల నుంచి రూ.4 లక్షల వరకు అప్పులు చేసి వాటికి వడ్డీలు కడుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎన్‌ఆర్ ఈజీఎస్ ద్వారా మంజూరైన సీసీ రోడ్ల పనులు చేసేందుకు అప్పులు చేస్తే వాటి బిల్లులు ఎప్పుడు మంజూరవుతాయో చేసిన అప్పులకు వడ్డీలు ఎలా చెల్లించాలో అర్థం కాక చేతులు ఎత్తేస్తున్నారు.

**నిధులు ఉపయోగించుకోలేపోతున్నాం**



గ్రామపంచాయతీ పనులు, ని ర్వహణ నిమిత్తం ఇప్పటి వర కు రూ.3.20 లక్షలు అప్పు చే శాను. వాటికి వడ్డీలు కట్టడమే ఇబ్బందిగా ఉంది. తాజాగా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణం నా వల్ల కావడం లేదు. కాంట్రాక్టర్లను ఆశ్రయించినా ఎవరూ ముం దుకు రావడం లేదు. ఈ కారణంగా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం.

– కుంజ కృష్ణ, సర్పంచ్, మామిడిగుండాల

**ఆ ప్రయత్నంలోనే ఉన్నా..**



మాది చిన్న గ్రామపంచాయతీ. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు వేతనాలు, ఈఎంఐ, విద్యుత్ చార్జీలకే సరిపోతున్నాయి. గతంలో చేసిన పనులకు బిల్లులు రాలేదు. అప్పులు పేరుకు పోయాయి. చాలాకాలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లు మంజూరయ్యాయి. సద్వినియోగం చేసు కోవాలని ధైర్యం చేస్తున్నా.

– రవిబాబు, సర్పంచ్, సీఎస్పీబస్తీ

## మార్చి 8 పండుగ కాదు.. పోరాట దీక్షా దినం

**టేకులపల్లి:** మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహి ళా పోరాట దినాన్ని ప్రభుత్వాలు, అధికార పార్టీలు ఉత్సాహంగా, పండుగలా మారుస్తున్నారని, ఇది సమానత్వం, ఆత్మ గౌరవం, హక్కుల కోసం చేసిన పోరాటాల ఫలితంగా లభించిందని, ఇది దీక్షా దినం అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ వోడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్యా శారద అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బద్దుతండాలో జరిగిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్ ధరలు రూ.300 నుంచి రూ.1150 పెంచి దేశ ప్రజలపై పెనుభారం మోపుతున్నారని విమర్శిం చారు. నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజల బతుకులను మరింతభారంగా మారు స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒకే తాను గుడ్డలని, అణచివేత, దాడులు, అత్యాచారాలు, హత్యల పట్ల పాలకుల వైఖరి ఒకే లా ఉందని ఆరోపించారు. 27 ఏండ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుని పార్లమెంట్‌లో తొక్కిపెట్టడానికి అధికార, ప్రతిపక్ష, పాలకవర్గ పార్టీలు ఉన్నాయని విమర్శించారు. 2023లో మహిళాభివృద్ధిని దెబ్బతీస్తూ స్త్రీ, పురుష అసమానత్వాన్ని పెంచి పోషించే బీజేపీ, బ్రాహ్మణీయ, పితృస్వామిక పాల నకు మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర లను తగ్గించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. నోముల కళావతి, మోకాళ్ల సుగుణ, తోటకూరి చిట్టెమ్మ, చింత లాలమ్మ, జే.సీతారామయ్య, భూక్యా హర్ష్య, నోముల భాను చందర్, నర్సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శారద

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తగూడెంటౌన్:** తల్లిపై అలిగి బయటకు వచ్చిన వివాహిత కనబడకుండా పోయిన సంఘటన గురు వారం పట్టణంలోని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. వన్‌టౌన్ ఎస్సై నర్సిరెడ్డి తెలిపిన వివరాలు... పోస్టాఫీస్ ఏరియా ప్రాంతం లో నివాసం ఉంటున్న వివాహిత మణుగూరు తొగ్గూడెంలో ఉంటున్న తన తల్లి వద్దకు వెళ్లింది. తల్లిపై అలిగి ఫిబ్రవరి 5న ఇంటి నుంచి బయటకు వచ్చింది. 25న సోదరుడు కొత్తగూడెంలో ఉంటున్న తన బావకు ఫోన్ చేసి యోగక్షేమాలు అడుగగా అక్క ఎలా ఉందని అడగగా.. ఇక్కడికి రాలేదని బావ సమాధానం ఇవ్వండంతో.. లేదు అక్క 5 తేదీన అక్కడికే వచ్చిందని చెప్పాడు. ఈ మేరకు అక్క కనిపించడం లేదని సోదరుడు మణుగూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ చేసి కేసును కొత్తగూడెం వన్‌టౌన్‌కు బదిలీ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తును చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

### నేటి నుంచి ఎమ్మెల్యే పర్యటన

**ఇల్లెందు:** వారం రోజుల విరామం తర్వాత ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఎమ్మెల్యే హరిప్రియ పర్యటించనున్నారు. గత నెల 23న 14, 15, 16వ వార్డుల్లో పర్యటించి సమస్యలు ఆరా తీయడంతో పాటు కొన్నిం టిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఆతర్వాత క్యాంపునకు తరలివెళ్లిన కౌన్సిలర్లతో చర్చలు, తదితర అంశాల నేపథ్యాన వార్డుల్లో పర్యటన ఆగిపోగా, శుక్రవారం 17, 18, 19, 20 వార్డు ల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారని గురువారం నాయ కులు తెలిపారు. కాగా, కేంద్రప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉదయం 9గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగే ధర్నాకు ప్రజాప్ర తినిధులు, బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే హరిప్రియ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

### 'ఆ కరపత్రంతో సంబంధం లేదు..'

**ఇల్లెందు:** మండలంలోని ఇందిరానగర్ పం చాయతీ పరిధి సుందరయ్యనగర్ వాసి, టీబీజీకేఎస్ నేత సుదర్శనం రంగనాథ్‌పై 23 ఏళ్ల క్రితం సీపీఎం ఆధ్వర్యాన విడుదల చేసిన ఓ కరపత్రాన్ని ఇప్పుడు కొందరు మళ్లీ ముద్రిం చారని సీపీఎం మండల కార్యదర్శి నబీ తెలిపారు. ఇల్లెందులో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అప్పటి కరపత్రాన్ని తిరిగి ముద్రించడం, పంపిణీతో తమకెలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆలేటి కిరణ్, కోడెం బోసు, జైబున్నీసా, అబ్బాస్, పద్మ, సుజాత, కృష్ణ పాల్గొన్నారు.

### కఠినంగా శిక్షించాలి

**పాల్వంచ:** డాక్టర్ ధరావత్ ప్రీతి నాయక్ మృ తికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్, ప్రభుత్వ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మనోహర్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రీతి మృతి పట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. మృతి బాధాకరమన్నారు. కార్య క్రమంలో సెక్రటరీ నూకల రంగారావు, భూక్యా చందు నాయక్, గుగులోతు భద్రు, నెహ్రూ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**టేకులపల్లి:** కాకతీయ మెడికల్ కాలేజీలో సీనియర్ వేధింపుల కారణంగా మృతి చెందిన మెడికో ప్రీతి మరణం దారుణమని, కారకుడైన సైఫ్‌ని కఠినంగా శిక్షించాలని గ్రామపెద్దలు, యూత్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి ముక్కంపాడుతండాలో గ్రామపెద్దలు, యూత్ ఆధ్వర్యంలో ప్రీతి సం తాప సభ నిర్వహించారు. గ్రామంలో కొవ్వొ త్తులతో ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## కొమరారం, బోడు మండలాలను ప్రకటించాలి



ఇల్లెందురూరల్: రామకృష్ణాపురంలో నినదిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

**ఇల్లెందురూరల్/టేకులపల్లి:** ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం కొమరారం, బోడు మండలాలను ప్రక టించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. ఇల్లెం దు మండలం రామకృష్ణాపురం, టేకులపల్లి మండ లంలోని పాతర్లగడ్డ, ఆర్‌సీపేట, ముర్రుట్ల గ్రామా ల్లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో కొమరారం, బోడు ప్రాంతాలు సామాజికంగా, రాజకీయంగా వెనుక బడిన ప్రాంతాలని గుర్తుచేశారు. ఆయా ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం మండలాలుగా ప్రకటించి, ఇల్లెందును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు 4వ తేదీన మండలం లోని ఇల్లెందు మర్రిగూడెం నుంచి ఇల్లెందు వరకు పాదయాత్ర నిర్వహిస్తూ 6న కొమరారం, 7న బోడులో బహిరంగసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని మధు కోరారు. ఈసమావేశాల్లో మర్రిగూడెం సర్పంచ్ చింత రజితతో పాటు నాయ కులు ఉదయ్, పొడుగు నర్సింహారావు, ఎట్టి నర సింహారావు, మేకల వినోద్, పూనెం సమ్మయ్య, రమేష్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, వజ్జా పాపయ్య, ముడిగ నరసింహారావు, రవి, హరీష్, లక్ష్మయ్య, చిట్టి, ముత్తయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ శిక్షణ తరగతులు ప్రారంభం



మాట్లాడుతున్న రేవతి

**సుజాతనగర్:** మూడు రోజుల పాటు జరగనున్న స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణ తరగతులు స్థానిక రైతు వేదికలో గురువారం ప్రారంభమయ్యాయి. హాజరైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లు, వీఓఏలకు స్వచ్ఛభారత్ నిర్వహ ణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ఎం.రేవతి మాట్లా డుతూ.. గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని పూర్తిగా అమలు చేయాలన్నారు. గ్రామా లలో నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రతి ఇం ట్లో ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి ఇం ట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని అన్ని గ్రామాలను ఓడీఎఫ్ మోడల్ గ్రామాలుగా తయారు చేయాలని చెప్పారు. ఓడీఎఫ్ సుస్థిరత, తడి, పొడి చెత్త నిర్వహణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశా లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, బూర్గంపాడ్ ఎంపీఓ సునిల్‌కుమార్, ఈసీ సందీప్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు, ఎఫ్ఏలు, వీఓఏలు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్‌ను బలహీనం చేస్తున్న కేంద్రం



మాట్లాడుతున్న జయలక్ష్మి

**కొత్తగూడెంఅర్బన్:** బడ్జెట్‌లో నిధుల కోత పెట్టి ఐసీడీఎస్‌ను కేంద్ర ప్రభుత్వం బలహీన పరుస్తోం దని, ఐసీడీఎస్ రక్షణ కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వా న్ని ప్రతిఘటించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపు నిచ్చారు. గురువారం కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు పోష కాహారాన్ని దూరం చేస్తోందని విమర్శించారు. ఐసీడీఎస్‌ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రక్తహీనత, శిశు మరణాల రేటును పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ పాత్ర కీలకమైందన్నారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంగన్‌వాడీ సేవలను గుర్తించినా మన కేంద్ర ప్రభుత్వ మాత్రం అంగన్ వాడీల శ్రమను గుర్తించడం లేదని విమర్శించారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు కే.బ్రహ్మాచారి, రమేష్, జిల్లా కార్యదర్శి జి.పద్మ మాట్లాడారు.

## ఉద్యోగుల పనితీరు భేష్



చెక్కు అందజేస్తున్న జీఎం

**ఇల్లెందు:** సింగరేణి సంస్థ 2022–23 సంవత్సరానికి గాను రవాణా లక్ష్యం 5.99 మిలియన్ టన్నుల లక్ష్యానికి గానూ 6.84 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేసిందని ఈ లక్ష్య సాధనలో విశేషంగా కృ షి చేసిన ఉద్యోగులు అభినందనీయులని ఏరియా జీఎం ఎం.షాలేము రాజు అన్నారు. గురువారం ఇల్లెందులోని సీహెచ్‌పీలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీ రైలు ద్వారా 34.7 లక్షల టన్నులు రవాణా చేసి ఇతర సీహెచ్‌పీలతో పాటుగా రూ.లక్ష నగదు బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఇదే ఒరవ డిని కొనసాగించి బొగ్గు రవాణాలో ఇల్లెందు ఏరియా పేరు ప్రఖ్యాతలు నిలుపాలని కోరారు. రక్షణతో కూడిన రవాణా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ క్రిష్టఫర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, పిట్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**కొత్తగూడెంరూరల్:** గ్రామ పంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. గురువారం లక్ష్మీదే విపల్లి మండలం అశోక్‌నగర్ గ్రామ పంచాయతీలో ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్.. అనే నినాదంతో హాథ్ సే హాథ్ అభియాన్ జోడ్ యాత్ర సందర్భంగా ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అం దుతాయన్నారు. బొమ్మిడి మల్లికార్జున్, అంతోటి పాల్, జెరీన, కొప్పుల రమేష్, కళ్లేపల్లి రాజా, రాజ్యలక్ష్మి, అక్బర్ పైజుద్దీన్, చంద్రగిరి సత్య నారాయణ, భూక్యా శ్రీనివాస్ ఉన్నారు.

**పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో...**

కొత్తగూడెం పట్టణంలోని సూపర్‌బజార్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు పోట్ల నాగేశ్వ రరావు ఆదేశాల మేరకు హాథ్ సే హాథ్ జోడో అభి యాన్ కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. వీటితోపాటు నూతన సంవత్సరం క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో జేబీ శౌరీ, మోతు కూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, గడ్డం రాజశేఖర్, వీరాపురం రామలక్ష్మణ్‌రావు, కసన బోయిన భద్రం, మహమ్మద్ గౌస్, జయ ప్రకాష్, అజ్మీరా సురేష్, మాలోతు విగ్నేష్ పాల్గొన్నారు.

**పాల్వంచ:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారడం లేదని, అవినీతి, ధరల పెంపుదలలో ముందంజలో ఉన్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమం లో భాగంగా గురువారం పట్టణంలో నవభారత్ గాంధీనగర్ ఏరియాల్లో పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో నూకల రంగారావు, జలీల్, బాలునాయక్, చారి, రాము, బాలు, మనోహర్ రావు, వీరయ్య చౌదరి, బత్తుల వెంకటే శ్వరరావు, గోలియా, ఖజామియా పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దింపుతాం



ఇల్లెందు: మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజాపంథా నాయకులు

సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుతామని పలువురు నినదించారు. వంట గ్యాస్ ధర పెంచి నందుకుగాను కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవ ర్గాల్లో గురువారం బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, ప్రజాపంథా ఆధ్వర్యంలో నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిత్యావ సర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై ధరలు పెం చుతూ సామాన్యులపై మోయలేని భారం మోపు తోందని విమర్శించారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంఅర్బన్: ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



పాల్వంచ: కేఎస్‌పీ రోడ్డులో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఇల్లెందురూరల్: గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలుపుతున్న సీపీఎం కార్యకర్తలు



జూలూరుపాడు: వీరభద్రాపురంలో ప్రజాపంథా నాయకులు

### అటెన్షన్ ప్లీజ్

### ప్రమాదకరంగా పశువైద్యశాల భవనం

**జూలూరుపాడు మండలం గుండెపుడిలోని గ్రామీణ పశువైద్యశాల భవనం ప్రమాదకరం గా ఉంది. భవనం స్లాబ్ దెబ్బతిని పెచ్చులు ఊడి ఇనుప ఊచలు బయటపడ్డాయి. గోడలు కూడా బీటలు బారాయి. వర్షాకాలంలో కురు స్తుంది. ఇంత ప్రమాదకరంగా ఉన్న భవనం లోనే వైద్యసిబ్బంది విధులు నిర్వర్తించాల్సిన దయనీయ పరిస్థితి. ఏ క్షణంలోనైనా కూలిపడే భవనంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వైద్యసిబ్బంది భయంభయంగా గడు పుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం తోపాటు శిథిలావస్థ భవనాన్ని కూల్చి వేసి,**



నూతన భవన నిర్మాణానికి నిధులు మం జూరు చేయాలని రైతులు, గ్రామస్తులు కోరు తున్నారు. – జూలూరుపాడు

ప్రశ్నించాల్సిన అధికారి : డాక్టర్ బి.బద్దూలాల్, మండల పశువైద్యాధికారి, జూలూరుపాడు
సెల్ నంబర్ : 9440419162